జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 1 | మే | 2025 • పేజీలు : 6

## బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో

మిగతా 2 లో...





# జిల్లాలో తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- **జిల్లా స్థాయి నీరు, పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశం**
- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నీరు , పారిశుద్ధ్య మిషన్ సమీక్ష సమావేశం ను బుధవారం ఐడిఓసి కార్యాలయం డి ఆర్ డి ఓ కార్యాలయం నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నీరు , పారిశుద్ధ్య అమలు, మరుగుదొడ్ల నిర్మాణం , వినియోగం, ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ కార్యక్రమాల ద్వారా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఎద్దటి లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధి కారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పెంపొందించేం దుకుగాను జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు , రైతు వేదికలు అన్నిటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ , ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు , విద్యు దీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో , ఆసుపత్రుల్లో మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు శానిటేషన్, పారిశుధ్యం పై అవగాహన కల్పించాలన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాల నందు ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు , పాఠశాల విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాల సేకరణ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు పాఠ శాలలలో ఇన్సులిన్ ప్లాంట్స్, తులసి, లెమన్ గ్రాస్, తిప్పతీగ తదితర ఔషధ మొక్కలను

మిగతా 2 లో...



## భూ సమస్యల పరిష్కారానికి పగడ్బందీగా భూభారతి చట్టం..

- **ఎమ్మెల్యే కూనంనేని**

**లక్ష్మీదేవి పల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని పిలుపునిచ్చారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో లోతువాగు గ్రామంలో జరిగిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలైన సర్వేనెంబర్ -17, అంబసత్రం, దేవాదాయ, పోడు, సింగరేణి, అసైండ్, వైల్డ్ ఫారెస్ట్, సిలింగ్, దొరవారి తదితర భూమి సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా చూపి, రైతాంగానికి మేలు చేసి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశయాలను, అంచనాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి. జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు పుణెం.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, అంతడపుల.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు నిండితే.. రైతుకు భరోసా

- **రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **ఇందిరమ్మ చెరువుబాటతో ... రైతు కంట ఆనందం... ఎమ్మెల్యే జారే ఆది నారాయణ**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని, చెరువులు నీటితో నిండుగా ఉంటే రైతుకు ఆనందంతో భరోసా దొరు కుతుందని, ఆ నీటితో పండిన పంటలు వలన రైతులు ఎంతోమంది కడుపు నింపుతారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలంలో ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా ఆయన నారంవారి గూడెం నరసింహసాగర్

మిగతా 2 లో...

## 10వ తరగతి ఉత్తీర్ణులైన... విద్యార్థులకు శుభాకాంక్షలు

**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఫెయిల్ అయినా విద్యార్థులు అధైర్య పడవద్దని మరల సప్లమెంటరీ పరీక్షలు రాసి పాస్ కావచ్చని సూచించారు. విద్యార్థులు ముమ్ముందు ఎన్నో విజయాలు సాధించాలని, అలాగే పరీక్ష ఫలితాల్లో అందరికీ ఆశించిన మార్కులు రాకపోవచ్చని, ఎవరూ నిరాశ పడొద్దని కోరారు. విద్యార్థులు తొందరపడి చెడు నిర్ణయాలు తీసుకోవద్దని, మిమ్మల్ని కళ్ళలో పెట్టి చూసుకుంటున్న మీ కన్న తల్లిదండ్రులు కన్నీరు మిగ ల్చవద్దని కోరారు.



# అకడమిక్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు సర్టిఫికెట్లు పరిశీలన

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించి బడిబయట పిల్లలను గుర్తించి స్కూల్లో చేర్చేలా గ్రామాల్లో కమ్యూనిటీ పరంగా సమావేశాలు నిర్వహించి పాఠశాలల్లో చేర్పించేలా మొబలైజేషన్ చేయడంలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను అకడమిక్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ పోస్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్లో అకడమిక్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ పోస్టులో పనిచేయడానికి దరఖాస్తులు చేసుకున్న ఆశ్రమ పాఠశాల, జీపీఎస్ పాఠశాల, వసతిగృహాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వారి సమక్షంలో సర్టిఫికెట్లు పరిశీలించారు. అనంతరం పీవో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాలల్లో మానిటరింగ్ విద్యాప్రమాణాలు పెంపొందించడానికి టీచర్లకు శిక్షణ ఇవ్వడం, బడిమానేసి బడి బయట తిరుగుతున్న పిల్లలను వారికి నచ్చచెప్పి పాఠశాలల్లో చేర్పించడం, అధికారుల



ఆదేశాలు ఎప్పటికప్పుడు అమలుచేయడం, విద్యా ప్రమాణాలు, పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలు గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించేలా విద్యాభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులను ఏసీఎంవోగా నియమించడం జరుగుతుందని పీవో తెలిపారు. అనంతరం ఏసీఎంవో పోస్టుకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా పిలిచి విద్యాకమిటీ సభ్యుల సమక్షంలో ఇంటర్వ్యూ చేసి అర్హులకు తప్పకుండా ఏసీఎంవో పోస్టులో నియామకం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఖమ్మం డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, భద్రాచలం ఎంఈవో రమ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి , శివ– కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. దీనిని వచనాలు అని పిలుస్తారని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి ఐి బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

విస్తృతంగా నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్ పౌండ్స్ నిర్మాణం ఉచితంగా నిర్మించవచ్చు అన్నారు. భూగర్భ జలాలు పెంపొందించడం కోసం ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు తప్పనిసరి అన్నారు. ఈ సంవత్సరం కనీసం 10,000 ఫామ్ పౌండ్స్ నిర్మించడమే లక్ష్యం అన్నారు. రైతు వేదికలలో ఇంకుడు గుంతలతో పాటు ప్లాంటేషన్ చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు , పంచాయతీలలో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ ఏడి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చెరువులు నిండితే..రైతుకు భరోసా



(మొదటి పేజీ తరువాయి...)

అలుగు, మద్దికొండ చెరువు ఆలుగు, మొద్దులమాడ చెరువు పంట కాలవ, కోయ రంగాపురం వాగుపైన చెక్ డామ్ మరమతులు, ఖమ్మంపాడు పరికల వాగు పైన నూతన చెక్ డాం నిర్మాణం పనులు, నారాయణపురం దగ్గర చెక్ డామ్ మరమత్తులు, అనంతారం దగ్గరలో గల చెక్ డ్యామ్ మరమత్తు పనులు, ఉట్లపల్లి వెంకమ్మ చెరువు పంట కాలవ మరమ్మతు పనులను ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. వర్షాలు ప్రారంభమయ్యే నాటికి మండలంలో ఉన్న పనులు మొత్తం పూర్తి చేసుకొని రైతులకు నీరు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే సహించేదిలేదు

- - ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ జాతీయ కన్వీనర్ కెచ్చెల రంగారెడ్డి




**భద్రాచలం, టౌన్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** మండలంలో రైతులు వ్యవసాయ కార్మికులు ఎప్పుడూలేని విధంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలకులు కారణమని ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ జాతీయ కన్వీనర్ కెచ్చెల రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం భద్రాచలంలో జరిగిన ఐక్య రైతుసంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి మహాసభలు నిర్వహించగా రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. మునిగెల శివప్రశాంత్, కాలం సుక్కయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగానికి సరైన గిట్టుబాటు ధరలేక ఆదాయాలు –పెరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాలను వీడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారన్నారు. రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అనంతరం 9 మంది సభ్యులతో రైతుసంఘం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కార్యదర్శిగా మడకం భీమరాజు, దాసరి సాయి అధ్యక్షులుగా కల్లూరి శంకర్, పాలెం సుక్కమ్మతో పాటు మరో ఏడుగురితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సమిడి సుజాత, కణితి శాంత, పీవోడబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు మునిగెల మహేశ్వరి, సరళ, మడకం విడమరాజు, షకీరా, శాంతక్క, ఆంధ్రఅయ్యలు పాల్గొన్నారు.

## పదిఫలితాలలో జవహర్ విద్యార్థుల హవా

- 100% ఉత్తీర్ణత సాధించిన జవహర్ విద్యాలయం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 30,ప్రజాజ్యోతి:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. మండల వ్యాప్తంగా మంచి ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలోని జవహర్ విద్యాలయంలో 51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 51 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇదే పాఠశాలకు చెందిన పి. సాయి సంతోష్ అనే విద్యార్థి 580 మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చాడు.38మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఇనుగంటి ప్రవీణ్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పలువురు మండల ప్రముఖులు ఉపాధ్యాయులు అభినందించారు.

## పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయదుందుభి




**భద్రాచలం టౌన్,ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** తెలంగాణలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. భద్రాచలం మండలంలో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. పాఠశాలకు చెందిన చింతం గీతిక 600 మార్కులకు 574, తిరువీధుల చంద్రిక 565, ఈర్ల రాజ్కుమార్ 552 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాసవరప్రసాద్, మాగంటి రమేష్ బాబులు ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో గణిత అధ్యాపకుడు ఎండి. బషీర్, విద్యాసంస్థల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరకట్నం కావాలని వేధిస్తున్నారు.

- మండుటెండలో గిరిజన మహిళ ఆందోళన

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** తన భర్త, అత్త, ఆడబిడ్డలు కలిసి వరకట్నం కావాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఓ గిరిజన మహిళ భద్రాచలం మనుబోతుల కాలనీలో భర్త ఇంటి ఎదుట మండుటెండలో ఆందోళనకు దిగింది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన రాజేశ్వరి అనే గిరిజన మహిళ గత కొన్నేళ్ల క్రితం మనుబోతుల కాలనీకి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంది. తనకు ఇద్దరు పిల్లలు కూడా ఉండటంతో భర్త, అత్త, –మామ, ఆడబిడ్డలు తనను వరకట్నం కావాలని వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. భర్త ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న గిరిజన మహిళనైన తనకు న్యాయం చేయాలని



పోలీసులను వేడుకుంది.

# 10 పరీక్ష ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంచి ఫలితాలు

- ఫలితాలలో బాలురు కంటే బాలికలదే పై చేయి
- డీఈవో వెంకటే శ్వరరావు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా లోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఫలితాలపై భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా డీఈవో వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు 12250 మంది విద్యార్థులు హాజరవ్వగా 112 08 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 91, 49 శాతం గా ఉన్నారని, ఇందులో బాలురు 59 71 కి గాను 53 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89, 10% ఫలితాలు సాధించగా, బాలికలు 62 79 కి గాను 5 8 8 8 మంది ఉత్తీర్ణులై 93, 77% ఫలితాలు సాధించారని, బాలుర కంటే బాలికలు 4, 67% ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లాలో ఉత్తీర్ణత శాతం గత సంవత్సరం కంటే 1, 10% పెరిగిందన్నారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం 15వ తేదీలోపు దరఖాస్తు చేసు కోవాలని, రి వెరిఫికేషన్, రి కౌంటింగ్, దరఖాస్తు విధానం కోసం విద్యార్థులు చదివిన పాఠశాల ప్రధా నోపాధ్యాయి లను సంప్రదించాలని, ఫెయిల్ అయిన విద్యార్థులు చెల్లిం చవచ్చని, మొత్తం 2 9 9 పాఠశాల నుండి పరీక్షలు రాయగా అందులో 78 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. వీటిలో ప్రైవేటు పాఠశాలలో 24, ప్రభుత్వ యాజమాన్యాలు 54, జిల్లాలో జీరో శాతం ఉత్తీర్ణత పాఠశాలలో లేవని డీఈవో తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ఎస్. మాధవరావు 9989027943 నంబర్ ను సంప్ర దించాలని కోరారు.

## పది పరీక్షలో 92 శాతం ఉత్తీర్ణత సాధించిన గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు






**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** భద్రాచల మండలంలో పదవ తరగతి పరీక్ష లో 173 విద్యార్థులు హాజరుకాగా 144 విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వై హాసిని 569/600 మండలంలో మొదటి మార్కులు సాధించింది. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు 69 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరుకాగ. 63 మంది ఉత్తీర్ణతతో 92 శాతం సాధించారు. వి.జ్ఞాన వికాసిని 551 మార్కులు., పి లక్ష్మీ కృష్ణ 531 మార్కులు, 500 కి పైగా మార్కులు ఐదు మంది విద్యార్థలు సాధించారు. మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు తోటమల్ల రమ, ఉపాధ్యాయులు విద్యార్థులని అభి నందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ప్రభంజనం సృష్టించిన రుద్రంపూర్ ప్రభుత్వ హైస్కూల్




**చుంచుపల్లి, ఏప్రిల్ 30 , ప్రజాజ్యోతి:** తెల ంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో రుద్రం పూర్ ప్రభుత్వ హై స్కూల్లో చదువుతున్న ఎండి సుహానకు 541/600 మార్కులతో మండల ఫస్ట్. ద్వితీయ స్థానంలో చుంచుపల్లి హైస్కూల్ కు చెందిన దీక్షిత 540/600 మార్కులు,సాయి లక్ష్య 537 /600 మార్కులు మూడు పాఠశాలల విద్యార్థులకు వచ్చాయని ఎంఈఓ బి . బాలాజీ తెలిపారు. మండలంలో గల రుద్రంపూర్ పాఠశాల 96% , పెనగడప 80%, బాబు క్యాంప్ 77% , చుంచుపల్లి హై స్కూల్ 82% తో ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణులయ్యారని , ఉత్తీర్ణత శాతం పెంపుకు సహకరించిన వివిధ పాఠశాలల సిబ్బందికి , విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు . రుద్రంపూర్ హైస్కూల్ విద్యార్థికి మండల ఫస్ట్ రావటం పట్ల స్థానికులు హెచ్ఎం కు అభినందనలు తెలిపారు .

## దేవాలయంలో భక్తుల సౌకర్యాలను పరిశీలించిన నూతన పాలకమండలి



**పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 30,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు బుధవారం ఉదయం దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి, దేవస్థాన నూతన పాలకమండలి చైర్మన్, డైరెక్టర్లు దేవాలయ ఆవరణలో భక్తులకు కావలసిన సౌకర్యాలు, అందుకు కావలసిన నిధులను ప్రభుత్వం దాతల ద్వారా ఏర్పాటు చేయుట దేవాలయ అభివృద్ధి విషయమై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాల కమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండిలి రామయ్య, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ






**బూర్గంపహాడ్, ఏప్రిల్30, ప్రజా జ్యోతి :** పదో తరగతి ఫలితాల్లో సారపాక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు మండలంలో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించారు. 96 శాతం ఉత్తీర్ణతతో 600 మార్కులకు గాను టి.భవ్య శ్రీ 511 మార్కులు, ఎన్ మోహనవర ప్రసాద్ 475, టి రాజదీప్ రెడ్డి 471 మార్కులను సాధించి స్కూల్ టాపర్స్ గా నిలిచారు.ఈ సందర్భం గా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## 10వ తరగతి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలదే హవా

### ప్రథమ ఉత్తీర్ణతతో రాహుల్ విజ్ఞాన్ ప్రభంజనం


**చర్ల, నవంబర్ 30, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రైవేట్ పాఠశాల లదే హవా కొనసాగింది. మండలంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు ప్రథమ శ్రేణి సాధించడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు 59 మందికి 59 మంది ఉత్తీర్ణత కాగా మండలం లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల గా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది. బిట్రగుంట. లాస్య లహరి 564 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థానం పొందగా గోగినేని వెస్లీ 545 పొంది పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహ శ్రీ 543 తృతీయ స్థానం సాధించారు. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవ స్థాపకులు డాక్టర్ డి . ఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి శాస్త్రి, కొసరాజు హరిచరణ్ , ప్రిన్సిపల్ వర్మ రాజు అభినందనలు తెలియజేశారు.

## ఎస్ ఎస్ సి -2025 ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన త్రివేణి




**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** నేటి ఎస్ ఎస్ సి ఫలితాలలో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చూపారు. ప్రగతి ఫలాల తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజ యదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో త్రివేణి – కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎస్ఎస్ సి గ్రేడులో మేమే, నేటి మార్కుల్లో కూడా మా త్రివేణి ముందుందని నిరూపించారు. ఎస్ఎస్ సి మార్కులు ప్రకారం 600 మార్కులకి 593 మార్కులు మా విద్యార్థిని ఆర్ రిషిక శ్రీ స్టేట్ నాలుగో ర్యాంకు సాధించిందని తెలిపారు. ఇవే కాకుండా 590,587, 587,587, 586,586,586,586,584,583, 583,583, 582, 581, 581,581,581,580,580 ఆపైన సాధించిన వారు 22 మంది, 570 పైన సాధించిన వారు 42 మంది సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలు సాధించి త్రివేణిని మొదటి స్థానంలో నిలిపారు. కొత్తగూడెంలో త్రివేణి స్కూల్లో 600 మార్కులకు గాను 593లో మార్కులు సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటి చెప్పారు. 580 పైన నలుగురు, 570 పైన 19మంది, 560 పైన 35 మంది, 550 పైన 53 మంది సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో తనకంటూ ఒక ప్రత్యేకత త్రివేణి కి ఉందన్నారు. అనుభవం, అంకితభావం కలిగిన భోదనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయం సాధ్యమైంది అని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు త్రివేణి పాఠశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వై వి సురేష్, శ్రీనివాస్ సింగ్ , వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందనలు తెలియజేసారు.

## 10 ఫలితాలలో గురుకుల బాలికల పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు





**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో ఇల్లందు గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పరీక్షలకు 71 మంది విద్యార్థులు హాజరు కాగా 67 మంది ఉత్తీర్ణులైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తెలిపారు. అదేవిదంగా భూక్యా హేమవతి 562/600, కేలోత్ జ్యోతి 538/600, అరేపుల శ్రావణి 536/600 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అత్యున్నత ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థిని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయ శంకుస్థాపన



**పాల్వంచ(రూరల్ ),ఏప్రిల్ 30,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం,పాండురంగాపురం తండా గ్రామం పంచాయతీ లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ శంకుస్థాపన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొనన్నారు. ఈ కార్యక్రమం లోఎడవల్లి క్రిష్ణ తో పట్టు అజ్మీర జగదీష్,లాలు , బాలు , జాబ్రు లాల్, జితేందర్, చినా విరు, మంగిలాల్ , ప్రసాద్, నాగేంద్ర, కుమార్, ఇల్లావత్ దేవి, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ



**పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 30,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ మరోసారి తన నాణ్యత గల విద్యా ప్రమాణాలను నిరూపించుకుంది. బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పరీక్షకు హాజరు అయిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసినారు. సాధారణ విద్యార్థులతో సాధించిన ఈ విజయం పాఠశాల స్థాయిని మరింత ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు.టీచర్ల నిబద్ధత, విద్యార్థుల బాధ్యతాయుత ఆచరణ,సానుకూలమైన స్కూలు వాతావరణం ఈ విజయానికి కారణాలని తెలియజేసినారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ ఈ విజయం వారి ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని వారి ముందు అనంతమైన ఆకాశం ఉన్నదని వారి ఆశయాలు ఆలోచనలు ఆకాశాన్ని తాకేలా ఉండాలని లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ఆటంకాలను అధిగమించి ముందుకు సాగి విజయాన్ని సాధించాలని అలసత్వం వహించరాదని కోరినారు. ఇంతటిస్ఫూర్తిదాయకమైన విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప రాణి, జి రమాదేవి, గీత, ఝాన్సీ, స్వాతి మహేశ్వరి, ప్రశాంతి, సత్య ప్రసాద్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పదవతరగతి ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం










**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి) :** పదవతరగతి ఫలితాలలో పాల్వంచ నారాయణ విద్యార్థుల ప్రభంజనం . నేడు ప్రకటించిన పదవ తరగతి 2024-25 వార్షిక పరీక్షా ఫలితాలలో పాల్వంచ నారాయణ పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగరవేశారు. ఈ ఫలితాలలో గంగవరపు అనుదీప్ 573, చంద్రశేఖర్ 560, మౌని శ్రీ 546 ,సందీప్ 538 వి.సాయి గణేష్ 536, యువ చంద్ర 533, కౌశిక్ 533, సాయితేజ 521 ,జోయెల్ 513 నాగలక్ష్మి 507 , రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని, 100% విద్యార్థులు పాస్ అయ్యారని పాల్వంచ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణ పాఠశాలల ఖమ్మం జిల్లా ఏ.జి.ఎం యోగ రాంకీ ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను, టీచర్లను, తల్లితండ్రులను అభినందిస్తూ, శాలువాలతో, బొకేలతో సత్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రాకర్స్ కాలుస్తూ, స్వీట్స్ పంపిణి చేస్తూ తమ ఆనందంతో నృత్యాలు చేసారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ విద్యార్థులను అన్నిరంగాలలో ముందంజ వేయడానికి, విలువలతోకూడిన విద్యను నేర్పించడానికి నారాయణ యాజమాన్యం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, హైస్కూల్ ఆర్ అండ్ డి అనిల్ కుమార్, ఈ-టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఏడీ రామకృష్ణ, 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, సుజిత్, సురేష్, రమేష్, వెంకటరత్నం, వీర, వినయ్, దీప్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## 10 ఫలితాలలో మాంటిస్సోరి విజయ దుందుభి





**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. పరీక్షల్లో 124 మంది విద్యార్థులు హాజరుకాగా 120 మంది ఉత్తీర్ణులయ్యారు. పెంటి హృషిత 574/600, మిట్ట లియోన 572/600 మార్పులతో పాటు 19 మందికి ఏ ప్లస్, 19 మంది 550, 60 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్, అకాడమిక్ డైరెక్టర్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## 10 ఫలితాలలో మార్గదర్శని విద్యార్థుల ప్రతిభ




**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో పట్టణంలోని మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 95 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏ. లక్ష్మి చంద్ర 570/600, ఇంక్రా జునైరా 560/600 మార్కుల తో పాటు 34 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ లు అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జవహర్ హైస్కూల్ లో అత్యుత్తమ ఫలితాలు


**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** 10వ తరగతి ఫలితాలలో పట్టణంలోని జవహర్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు బుధవారం ప్రిన్సిపల్ వెంకటస్వామి తెలిపారు. 16 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాక 15 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పదో తరగతి పరీక్షల్లో క్రాంతి విద్యాలయం హవ



**భద్రాచలం టౌన్,ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** 2024 -2025 విద్యాసంవత్సరానికి వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో క్రాంతి విద్యా లయం విద్యార్థులు విజయ దుందుభి మోగిం చారు. మొత్తం 28 మంది విద్యార్థులు హాజరు కాగా 28 మంది విద్యార్థులు పాసై నూటికి నూరు శాతం ఫలితాలతో ఉత్తమ పాఠశాలగా నిలిపారు. క్రాంతి విద్యాలయం విద్యార్థి ఎన్ ఎజర్కు 10/10 జీపీఏ సాధించాడు. మొత్తంగా సదరు విద్యార్థికి 562 మా ర్కులు వచ్చాయి. క్రాంతి విద్యాలయం యాజ మాన్యం, టీచింగ్ స్టాఫ్ సదరు విద్యార్థిని అభినందించారు. క్రాంతి విద్యాల యంలో పదిమంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి నూటికి నూరు శాతం ఫలితాలతో భద్రాచలంలోని ఉత్తమ పాఠశాలగా నిలిపారు. తమపై నమ్మకం ఉంచి తమ విద్యార్థులను క్రాంతి విద్యాలయంలో చది విం చిన ప్రతి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు అని కరస్పాండెంట్ సమత తెలి పా రు . విద్యార్థులకు చదువుతోపాటు జీవిత నైపుణ్యాలు అందించటమే తమ లక్ష్యమని, క్రాంతి విద్యాలయం ఎల్లప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. అధ్యాపక అధ్యాపకేతర బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన జ్యోతి హై స్కూల్ విద్యార్థులు

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** 10 వ తరగతి ఫలితాల్లో జ్యోతి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2024-25 పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఎం. సంజన 557/600, పి. లోచిన శ్రీ 552/600, ఎన్ ఐశ్వర్యలక్ష్మి 547/600, డి. సుధామాధురి 529/600, జి. అన్వేష్-528/600, యు. హర్షిత. 526/600, వి. 526/600, ఎం. నిహారిక 511/600, వి. భావన 504/600, టీ. సిరిచందన 504/600 మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, అధ్యాపక బృందమును తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ ఏ.శ్రీధర్ రెడ్డి అభినందించారు.



# జిల్లా ప్రజల గొంతెండడానికి మంత్రి తుమ్మలే కారణం

- మంచినీటి కోసం నిల్వ ఉంచిన గోదావరి నీటిని సాగర్ కాలువకు తరలింపు
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** మిషన్ భగీరథకు నీటి కొరత తుమ్మల పుణ్యమేనని, జిల్లా ప్రజల గొంతెండడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మేడే ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా భద్రాచలం వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బండారు చందర్రావు భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అశ్వాపురం మిషన్ భగీరథ మంచినీటి నిల్వ కేంద్రం నుండి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా 9000 క్యూసెక్కుల నీటిని గోదావరికి గండి కొట్టి సాగర్ కాలువకు తరలింపు చేయడం వల్ల జిల్లాలో మంచినీటి కొరత ఏర్పడిందని, జిల్లా ప్రజలకు మంచినీటి కొరత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యమేనని విమర్శించారు. గోదావరి నదిలో నీరు నిల్వ లేకపోవడంతో వారం రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించడం సాధ్యం కాదని అధికారులు పేర్కొంటున్నారని అన్నారు. ముందు చూపు లేకుండా గోదావరి నదికి గండి కొట్టి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగర్ కాలువకు నీరు తరలించడం వల్ల మంచి నీటి కొరత ఏర్పడిందని ఆయన అన్నారు. మంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. జిల్లా ప్రజలకు నష్టం కలిగించే విధంగా గోదావరి నీటిని తరలించుకుపోతే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మే 2వ తేదీ జరిగే గ్రామీణ వైద్యులమ హాసభలను జయప్రదం చేయండి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం పిలుపు

**టేకులపల్లి,ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** మే 2వతేది కొత్తగూడెం జిల్లా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ మహాసభలు పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల నుండి గ్రామాలలో పనిచేసే గ్రామీణ వైద్యులు ప్రజలతో మమేకమై ప్రాథమిక వైద్యం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రేయి అనక పగలు అనక ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని గ్రామీణ వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, అలాగే ప్రాథమిక హక్కులు కల్పించాలని ఈ మహాసభలో తీర్మానం చేసుకొని సాధ్యం చేసుకునే విధంగా పోరాడుతామని వారు తెలిపారు. ఈ మహాసభకు విధిగా ప్రతి గ్రామీణ వైద్యుడు హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రావు, ఏ.నటరాజ్, టేకులపల్లి మండలం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. కె. పాషా. ఎం. డి పాషా తదితరులు పాల్గొన్నారు.


## ఏఐటియుసి పోరాట ఫలితం అంగ న్వాడీలకు మే నెల మొత్తం సెలవులు

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మంత్రి సీతక్క కి ధన్యవాదాలు
- రేపటినుండి అంగన్వాడీలు టి హెచ్ ఆర్ ఇచ్చి మే నెల మొత్తం సెలవులు తీసుకోవచ్చు




**కొత్తగూడెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** ఐసీడీఎస్ కమిషనర్ తో బుధవారం హైదరాబాద్ లో జరిగిన చర్చల్లో వారు సెలవులు ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం మండుతున్న వేసవి ఎండలలో అంగన్వాడీ కేంద్రాలకి చిన్నారులు, గర్బవతిలు రాలేని పరిస్థితి ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు నేపథ్యంలో తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఐసీడీఎస్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఐసీడీఎస్ చరిత్ర లో వేసవి శెలవులు టెక్ హామ్ రేషన్ పద్దతి లో లబ్దదారులకు ఫీడింగ్ అందించి సెంటర్స్ కు రాకుండా సెలవలు ప్రకటించటం జరిగింది అని తెలియచేసారు. మినీ అంగన్వాడీ సెంటర్ ను మెయిన్ సెంటర్ లుగా ప్రమోట్ చేస్తూ టీచర్ గా పని చేస్తున్న వారికి వేతనం 6750 నుండి 13650 రూపాయలకు పెంచుకు మే నెల నుండి వేతనం అందించనున్నట్లు ఐసిడిఎస్ శాఖ కమిషనర్ క్రాంతి వెస్లీ ఏఐటీయూసీ నాయకులు కి బుధవారం జరిగిన కార్మిక సంఘాల జాయింట్ మీటంగ్ లో తెలియ చేశారు అని ప్రసాద్ తెలిపారు. పోరాటాల ద్వారా నే హక్కులు సాధించ వచ్చును అని మరోసారి నిరూపణ జరిగింది అని వేసవి సెలవలు ప్రకటించిన ప్రభుత్వం కి మంత్రి సీతక్క కి అధికారులకు ఏఐటీయూసీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏఐటీయూసీ అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోనె మణి ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, భూక్య లలిత, కృతజ్ఞతలు తెలిపారు.

## 85 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏహెచ్ఎస్ బాలుర పాఠశాల



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** భద్రాచలం పట్టణంలోని కెసిఆర్ కాలనీలో ఉన్న ఏహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 85 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గుగులోత్ చరణ్ 476 మార్కులు సాధించి పాఠశాలల్లో ప్రధమా స్థానంలో నిలిచాడు. పాఠశాల నందు 21 మంది విద్యార్థులు పరీక్షల పాల్గొనగా 17 మంది విద్యార్థులు 400 పైగా మార్పులు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ నరేందర్, వార్డెన్ గుగులోత్ మోహన్ లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

## ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు

**టేకులపల్లి,ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల పరిధిలో 10వ తరగతి విద్యార్థులు వార్షిక ఫలితాలలో మంచి ప్రతిభ చాటారు అని ఎంఈవో జనగ్ తెలిపారు. బుధవారం టేకులపల్లి ఎంఈవో కార్యాలయంలో పదోవ తరగతి ఫలితాలపై ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 12 పాఠశాలలలో 445 మంది విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలు రాశారు. వారిలో 406మంది ఉతీర్ణత సాధించి 91.25 ఉతీర్ణత శాతం సాధించారు. టేకులపల్లి ఎంజిజెబి జె టీకేపీ(బి) 64 మంది విద్యార్థులకు 64 మంది, జిల్లా పరిషత్ బేతంపూడి పాఠశాలలో 8 మందికి 8 మంది నూరుశాతం ఉతీర్ణత సాధించారు. అలాగే ఎంజిజెబిజె టీకేపీ(జి) 65మంది 64మందితో 98 శాతం, తరువాత 97శాతంతో కోయగూడెం ఆశ్రమ పాఠశాల. 97శాతంతో సులానగర్, 92శాతంతో టేకులపల్లి ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి అని తెలిపారు. అలాగే మండలం ఫస్ట్ టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని వాంకడోత్ శ్రీ హరిణి పవర్ కి 546 మార్కులు, ఎన్.గీత 545 మార్కుల్ సాధించారు.

## ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

- యోగ శిక్షకులు కొచ్చర్ల రాణి



**చుంచుపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** జిల్లా యువజన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో బుధవారం నుండి ప్రారంభమైన ఉచిత యోగ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని యోగ శిక్షకురాలు కొచ్చర్ల రాణి తెలిపారు. కొత్తగూడెం డిఎస్పి ఆఫీస్ ఎదురుగా ఉన్న చుంచుపల్లి హై స్కూల్ నందు ఉదయం 6గంటల నుండి ప్రారంభం అవుతాయి... కావున 15సంవత్సరాల లోపు పిల్లలందరూ హాజరై యోగ చేసి ఆరోగ్యం తో పాటు జ్ఞాపక శక్తీ పెరగడానికి, మంచి ఆలోచనలు, మంచి నడవడిక, అలవరచు కోవాలని కోరారు. యోగ ట్రైనర్ గత 20 సంవత్సరాల అనుభవం 10 వేల విద్యార్థినులకు తరగతులు తీసుకున్న అనుభవం కలిగిన మాస్టర్ చే తరగతులు ఇవ్వబడునని, అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు



**బూర్గంపహాడ్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** అసంఘటిత కార్మికులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు కోరారు. భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి కార్మికుడు విధిగా ఈ-శ్రమ్ వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ పరిధిలోని విజయనగర్ కాలనీలో బుధవారం అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల కు ఐతే ప్రమాదవశాస్తూ మరణం సంభవిస్తే ఆరు లక్షల 30 వేల రూపాయల వరకు వస్తాయని దీనికి ఎఫ్ఐఆర్ నమోదు మరియు పోస్టుమార్టం తదితర కాపీలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాదపుశాత్తు అంగవైకల్యం చెందితే సదరం క్యాంపు సర్టిఫికేట్ పర్సంటేజ్ ప్రకారం ఇన్సూరెన్స్ వస్తుందని సహజ మరణం జరిగినట్లయితే కార్మిక శాఖ ద్వారా రూ.1,30,000, అంతేకాకుండా ఇద్దరు పిల్లలుగాను ఉన్నట్లయితే వారికి ఇరువురు కు వివాహం మరియు ప్రసూతి కాన్పు సహాయం 30000 రూపాయలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేస్ పాక నరసింహారావు బిట్ర సాయిబాబా, రావులపల్లి ఈశ్వరయ్య, లక్ష్మి రాజు రాము సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో ప్రభజనం సృష్టించిన సెయింట్ జోసెఫ్ పాఠశాల




**చుంచుపల్లి, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 30 :** తెలంగాణ ఎస్.ఎస్.సి ఫలితాల్లో నూటికి నూరు శాతం సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు సంచలనం సృష్టించారు. 500 పైగా మార్కులను 46మంది విద్యార్థులు సాధించారు అంతేకాకుండా అఫ్ఫాన్ అహ్మద్ 581 / 600 పాఠశాల టాపర్ నిలిచాడు. ఈ విజయంతో గతం కంటే గొప్పగా అందరికన్నా మిన్నగా అన్నట్టుగా నిలిచింది సెయింట్ జోసెఫ్ పాఠశాల. ఈ అద్భుతమైన విజయం మా విద్యార్థుల కృషి సంకల్పం , అంకితభావం, మా ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషి , తల్లిదండ్రుల నిరంతర మద్దతు ఈ విజయం ఒక ప్రతిబింబం, అత్యాధునిక విద్యా విధానాలు అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం ఈ సంచలనాలకు మూలమని ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థుల హవా

- -721 మందికి 623 మంది ఉత్తీర్ణత



**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఇల్లందులో ప్రభుత్వ విద్యార్థుల హవా కొనసాగింది. మండలంలోని జడ్పిహెచ్ఎస్ 21 పిట్ లో 12 మంది విద్యార్థులకు గాను 10 మంది, జడ్పిహెచ్ఎస్ కొమరారం లో 28 మంది విద్యార్థులకు గాను 25 మంది, జడ్పిహెచ్ఎస్ చల్లసముద్రంలో 46 మంది విద్యార్థులకు గాను 46 మంది, జడ్పిహెచ్ఎస్ (బాలికలు) ఇల్లందు లో 45 మంది విద్యార్థులకు గాను 38 మంది, జడ్పిహెచ్ఎస్ సుభాష్ నగర్ లో 47 మంది విద్యార్థులకు గాను 36 మంది, జెబిఎస్ పాఠశాలలో 50 మంది విద్యార్థులు గాను 33 మంది, మెయిన్ రోడ్ హై స్కూల్ లో 20 మంది విద్యార్థులకు గాను 16 మంది, తెలంగాణ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్, చెన్నంగుల గడ్డ లో 48 మంది విద్యార్థులకు గాను 47 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్ బొజ్జాయిగూడెంలో 47 మంది విద్యార్థులకు గాను 36 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్ రొంపెడులో 84 మంది విద్యార్థులు గాను 84 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ గర్ల్స్ హైస్కూల్ (ఓల్డ్) ఇల్లందులో 46 మంది విద్యార్థులకు గాను 30 మంది, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) ఇల్లందులో 71 మంది విద్యార్థులకు గాను 67 మంది, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల (బాలురు) లో 34 మంది విద్యార్థులకు గాను 30 మంది, సింగరేణి కాలరీస్ హైస్కూల్ ఇల్లందులో 70 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 721 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 623 మంద విద్యార్థులు 86.4 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### ప్రైవేటు పాఠశాలల్లో 88.5 శాతం ఉత్తీర్ణత

పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ హై స్కూల్స్ లో 105 మంది విద్యార్థులకు గాను 95 మంది, ఎంఆర్జి నారాయణ హై స్కూల్ లో 12 మంది విద్యార్థులకు గాను 8 మంది, భారత్ హై స్కూల్ సుభాష్ నగర్ లో ఆరుగురు విద్యార్థులు గాను ఐదుగురు, శ్రీ సరస్వతి హై స్కూల్ లో 10 మంది విద్యార్థులకు గాను 9 మంది, మాస్టర్ మైండ్స్ హై స్కూల్ లో 22 మందికి గాను 20 మంది, జోహార్ హై స్కూల్ లో 16 మంది విద్యార్థులకు గాను 15 మంది, ప్రియదర్శిని హై స్కూల్ లో 23 మంది విద్యార్థులకు గాను 21 మంది, కాకతీయ హై స్కూల్ లో 49 మంది విద్యార్థులకు గాను 45 మంది, విశ్వశాంతి హై స్కూల్ (ముకుందాపురం) లో 30 మంది విద్యార్థులకు గాను 28 మంది, మాంటిస్సోరి హై స్కూల్ లో 124 మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేటు పాఠశాలల్లో 1118 మంది విద్యార్థులకు గాను 989 మంది విద్యార్థులతో 88.5 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# జీతాలు పెంచకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం





- సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరిక.
- సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష, భారీ ధర్నా

**కొత్తగూడెం ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి:** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమకు గుర్తింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రమలు గుర్తించి జీతాలు వెంటనే పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్షను చేపట్టి అనంతరం హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచుతున్నామని, శుభవార్తా త్వరలోనే చెబుతామని మోసం చేయకుండా కళ్ళ బొల్లి మాటలు ఆపి వెంటనే ప్రకటన చేయాలని కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ప్రకటన చేయాలని కోరుతూ దశలవారీగా కాంట్రాక్టు కార్మికులు ఉద్యమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు . సింగరేణి ప్రధాన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రికి యూనియన్ల అన్నింటి తరఫున వినతి పత్రాలు మన గోడు చెప్పినప్పటికీ త్వరలోనే జీతాలు పెంచుతామని అని ప్రకటన చేసి సంవత్సరం గడుస్తున్న నేటికీ ఒక్క ప్రకటన కూడా జీతాల విషయంలో చేయకుండా ఎటువంటి పురోగతి లేదని వారు విమర్శించారు. గత నాలుగు నెలల నుండి సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ ని కలిసి జేఏసీ నాయకులు కోదండరాం తో చర్చలు జరిపినప్పటికీ ఎటువంటి మార్పు లేదని ప్రకటన చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నాయి తప్ప కార్మికులకి ఎటువంటి శుభవార్త ఎందుకు చెప్పలేదని వారు ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల కమిటీ వేసి ప్రకటిస్తామని ఇదిగో ప్రకటిస్తాము అదిగో ప్రకటిస్తాము అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప కాంట్రాక్టు కార్మికుల శ్రమను మాత్రం గౌరవించట్లేదని వారు విమర్శించారు సింగరేణి స్ట్రక్చర్ మీటింగ్ లో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల గురించి చర్చించకుండా జీతాలు వైద్య సదుపాయాలు కార్మికులకు ఇచ్చే సౌకర్యాల పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా ఆ మీటింగ్ ను ముగించి మళ్లీ కాంట్రాక్టు కార్మికులకు నష్టం చేకూర్చారని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కోలిండియా వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 22న అమలు చేసి గెజిట్ చేసి వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40000 మంది కార్మికులు సింగరేణిలో పనిచేస్తుంటే అత్యధిక భాగం సింగరేణి లాభాల్లో తమ శ్రమ ఉందని లాభాల్లో వాటా కూడా ఇవ్వాలని అడుగుతుంటే వేతనాలు మాత్రం పెంచకుండా మాయ మాటలతో కార్మికులను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు రాష్ట్రంలో ఉన్న శాసన సభ్యులకు మంత్రులకు ప్రజాప్రతి నిధులకు వినతి పత్రాలు ఇచ్చామని మాటలకు మాత్రమే పరిమితమై ఆచరణ మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని కాంట్రాక్టు కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని వారు విమర్శించారు ఈ దీక్షను కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం ఏజే రమేష్ ఆర్ మధుసూదన్ కాపు కృష్ణ, రెడ్డి ఎం శ్రీనివాస్ విశ్వనాథ్ లు దీక్షా శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రారంభించిన జేఏసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జీతాలు ఇప్పటికైనా పెంచకుంటే కాంట్రాక్టు కార్మికుల సత్తా ఏమిటో భవిష్యత్తు కార్యరూపం దాల్చకముందే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు .దీక్ష అనంతరం భారీ ధర్నాను చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమానికి జేఏసీ నాయకులు భూక్య రమేష్ , సతీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు బి మధు, ఎస్ కే యాకుబ్ షావలి, యాకయ్య, మేడిపల్లి కరుణాకర్, రాంసింగ్, మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులందరూ జీతాలు పెంపుదలపై ఒక్క తాటిపై ఉన్నారని జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం ఉగ్రరూపం దాల్చాల్సి నటువంటి సమయం ఆసన్నమైందని వారు తెలిపారు . అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు. కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఎసి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సు కోసం చొరవ చూపించి వేతనాలు పెంచే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకత్వం డిమాండ్ చేసింది. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు తీవ్రమైన పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలని వారు అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనాల అమలు కోసం సీరియస్ గా తీసుకోకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని వారు హెచ్చరించారు. పోరాటం ఉగ్రరూపం దాల్చకముందే జీతాలు పెంచాలని వారు కోరారు.

### సంపూర్ణ సంఘీభావం మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

సింగరేణి కాంట్రాక్టు కార్మికులు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, కార్యదర్శి జాటోత్ కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబీ శౌరి, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఏ ఐ ఎఫ్ టి యు రత్నకుమార్ ,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, డి వీరన్న, నందిపాటి రమేష్, గోపాల్ రావు ,సంపూర్ణ మద్దతు తెలిపారు . ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు దూలం శ్రీనివాస్ దూలం శ్రీనివాస్ కే బ్రహ్మచారి డి వీరన్న రాజశేఖర్ చంద్రశేఖర్ సక్రం రాజేష్ శంకర్ విజయ్ ఉప్పెర్ల ప్రశాంత్ శంకర్ మల్లేష్ రవి సమ్మయ్య రాణి రాజ్యలక్ష్మి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్పి డిప్యూటీ సూపరిండెంట్ కు ఘన సన్మానం

**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సిహెచ్పి డిప్యూటీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న యండి. సలీమ్ పదవి విరమణ చేయు చున్నందున బుధవారం యాజమాన్యం, గుర్తింపు సంఘం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిజియం క్రీస్టఫర్ మాట్లాడుతూ సలీమ్ డిప్యూటీ సూపరిండెంట్ గా తమ విధులను సక్రమంగా నిర్వహించారని, విధుల్లో అంకితభావంతో ఉండి వృత్తి ధర్మాన్ని పాటించేవారని కొనియాడారు. సర్వీస్ రికార్డులో ఎలాంటి మెమోలు లేకుండా ఉద్యోగం సర్వీస్ పూర్తి చేశారన్నారు. అనంతరం గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సలీమ్ సింగరేణిలో బీసీఎఫ్ గా ఉద్యోగంలో చేరి 1992లో సింగరేణి నిర్వహించిన క్లర్క్ల ఉద్యోగానికి పరిక్షలు నిర్వహించగ క్లర్క్ గా సెలెక్ట్ అయి అంచెలంచెలుగా ఎదుగుతూ డిప్యూటీ సూపరిండెంట్ గా సూపర్ పదోన్నతి పోందారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘ నేత ఎస్డి. మహబూబ్, మినిస్ట్రీల్ స్టాఫ్ లచ్చిరామ్, మోహిన్ బాష, వీరన్న, ఆఫీస్ సూపరిండెంట్ మణి రవింద్ర కుమార్, వజ్రాల అప్పిరెడ్డి, మోషిన్ అహ్మద్, ప్రభుదాస్, యాకూబ్, సంతోష్ కుమార్, మందాల సమ్మయ్య, ముఖేష్ పాసి, వీరస్వామి, హేమంత్ కుమార్, మనోజ్ కుమార్, ప్రకాష్, టి శ్రీనివాస్, బట్టు రవి, బానోతు రవి, శ్వేత, చంద్రకళ, పద్మ, కుమారి పాల్గొన్నారు.

